

## బీఆర్ఎస్‌తోనే..అభివృద్ధి సాధ్యం

### మెట్టుగూడలో మహిళలతో నిర్వహించిన సమావేశంలో కార్పొరేటర్ రాసూరి సునీత

అడ్డగుట్ట, నవంబర్ 21 : అభివృద్ధిని కొనసాగించాలంటే మరోమారు బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత అన్నారు. మెట్టుగూడ స్కైలాబ్ హోటల్ సమీపంలోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది మహిళలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ ఇన్‌చార్జ్ కిషోర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల పార్టీ అని అన్నారు. కావున బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉంటుందని ఆయన గుర్తు చేశారు. అనంతరం కార్పొరేటర్ రాసూరి సునీత మాట్లాడుతూ... కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఢిల్లీలో మోకరిల్లే పార్టీలని అన్నారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావు ఎక్కడ కూడా నిధుల విషయంలో రాజీ పడకుండా ప్రతి బస్తీ, కాలనీలను అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వంజరి సతీష్‌కుమార్ పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన మహిళలు

## ఓటరు స్లిప్పులు పంపిణీ



ఓటరు స్లిప్పులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రాసూరి సునీత

అడ్డగుట్ట, నవంబర్ 21 : ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మెట్టుగూడ డివిజన్ పరిధిలోని కేశవ్‌నగర్ కాలనీ, పాండవ బస్తీలకు వెళ్లి ప్రజలకు ఆమె ఓటరు స్లిప్పులను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి పద్మారావును గెలిపించాలని కోరారు.



## ఘనంగా ఎల్లమ్మ కళ్యాణమహోత్సవం

అడ్డగుట్ట ఏ సెక్షన్‌లో బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ కళ్యాణమహోత్సవంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తనయుడు, బీఆర్ఎస్ యువనేత రామేశ్వర్ గౌడ్ సతీసమేతంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ ఆయనను శాలువాతో సత్కరించారు. – అడ్డగుట్ట, నవంబర్ 21

# ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి

**ఎన్నికల ప్రచారంలో పద్మారావుగౌడ్**

సికింద్రాబాద్,నవంబర్21 : సికింద్రాబాద్ ప్రజల సమస్యల పరిష్కారానికై పూర్తి అవగాహనతో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తూ అనేక సమస్యలను పరిష్కరించామని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ హేమతో కలిసి మంగళవారం విస్తృతంగా పర్యటించారు.డివిజన్ పరిధిలోని ఎరుకల బస్తీ, టీ ఆర్ టీ క్వార్టర్స్, బీదల బస్తీ, సీతాఫల్‌మండి తదితర ప్రాంతాల్లో పర్యటించారు.ముందుగా సీతాఫల్‌మండి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం టీఆర్‌టీ క్వార్టర్స్‌లో ఉప్పలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీతాఫల్‌మండి ప్రాంతం రూపాన్ని మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సీతాఫల్‌మండిలో జూనియర్, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయడంతో పాటు రూ.30 కోట్లతో కొత్త భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. కుట్టివెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి కొరకు కొత్త భవనాల నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. సెట్విన్ కేంద్రం ఏర్పాటుతో శిక్షణ, స్వయం ఉపాధికి బాటలు వేశామని తెలిపారు.ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వార్డు కార్యాలయాలు, ఫంక్షన్‌హాళ్ల నిర్మాణ పనులు తమ హయాంలో చేపట్టామని గుర్తు చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో మంచి నీటి సరఫరా పెంచేందుకు మారేడ్‌పల్లి, తార్నాక, శాంతి నగర్ రిజర్వాయర్‌లను కొత్తగా సుమారు రూ.34 కోట్లతో నిర్మించామని, 10 నుంచి రిజర్వాయర్‌ల సంఖ్యను 13కు పెంచామన్నారు. అంబర్ నగర్ ప్రాంతంలో రోజు నీటి సరఫరా చేపడుతున్నామని, 310 కిలో మీటర్ల పైపు లైన్ల సామర్థ్యం నుంచి 356 కిలో మీటర్లకు విస్తరించామని తెలిపారు. 12,254 మందికి ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్‌లను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్ రెడ్డితో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సీతాఫల్‌మండిలో నగర డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి, కార్పొరేటర్ హేమతో కలిసి ఇంటింటికీ ప్రచారం చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్



సీతాఫల్‌మండి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్



బీదల బస్తీలో మహిళకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ తదితరులు



సీతాఫల్‌మండిలో ఇంటింటికెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు కోడలు శిల్పాగౌడ్ తదితరులు



ఎన్నికల ప్రచారంలో భాగంగా డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్‌ను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు



డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్‌కు వీరతిలకం దిద్దుతున్న మహిళ



ఇంటింటికీ బీఆర్ఎస్ వాల్ పోస్టర్‌ను అతికిస్తున్న మహిళ



టీఆర్టీక్వార్టర్స్‌లో ఓటు అభ్యర్థిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ , చిత్రంలో పల్లె రవిగౌడ్ తదితరులు



టీఆర్టీ క్వార్టర్స్‌లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

ప్రచారంలో భాగంగా డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్‌తో సెల్ఫీ దిగుతున్న యువతి

